# నగర పాలక సంస్థ, గుంటూరు

## పత్రికా ప్రకటన

తేది: 4-7-2025

గుంటూరు నగరంలో ఈనెలాఖరు నాటికి ప్రజలు మెచ్చేలా పారిశుధ్యాన్ని అందించేందుకు నగర పరిధిలోని 3 నియోజకవర్గాల వారీగా ప్రత్యేక కార్యాచరణ సిద్దం చేస్తున్నామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యురాలు గల్లా మాధవితో కలిసి, పశ్చిమ నియోజకవర్గంలో కార్పొరేటర్లు, ప్రజారోగ్య కార్యదర్శులు, ఇన్స్పెక్టర్లతో పారిశుధ్యం మెరుగు కోసం ప్రత్యేక సమీక్షా సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, మన గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ఉన్నటువంటి మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని 57 ఎలక్షన్ వార్డ్స్ ని ఒక్కొక్క వార్డ్ ఒక్కొక్క శానిటరీ డివిజన్ గా చేస్తూ అక్కడ కావాల్సినటువంటి కార్మికులు, పుష్ కాట్స్, ట్రాక్టర్లు, ఇతర వస్తువుల కేటాయింపు చేసి, మ్యాపింగ్ చేస్తున్నామన్నారు. మ్యాపింగ్ చేసే ప్రక్రియలో శాసన సభ్యులు, కార్పొరేటర్ల సూచనలు తీసుకుంటున్నామన్నారు. సమీక్షలో కొన్ని డివిజన్లలో కార్మికుల కొరత, డెప్యుటేషన్లు, సరిపడా పుష్ కాట్స్, వస్తువులు లేకపోవడం గుర్తించామని, వాటిని త్వరలోనే అందిస్తామని తెలిపారు. రానున్న నెల రోజుల కాలంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ని సిద్దం చేసుకొని, నగరంలో ప్రతి ఇంటి గేటుకు ఆర్ఎఫ్ఐడి ట్యాగ్ లు ఏర్పాటు చేసి నూరు శాతం ఇంటింటి చెత్త సేకరణ చేసేలా ఏఐ టెక్నాలజీ ద్వారా పర్యవేక్షణ చేస్తామని తెలిపారు. కమర్షియల్ సంస్థలు తప్పనిసరిగా కమర్షియల్ ఏజన్సీలకే వ్యర్ధాలు ఇవ్వాలని, అలా కాకుండా రోడ్ల, మీద డ్రైన్లలో వేస్తె చర్యలు తీసుకుంటామన్నారు.

శాసన సభ్యులు మాధవి మాట్లాడుతూ గుంటూరు పశ్చిమ నియోజకవర్గాన్ని పర్యావరణహిత, పరిశుభ్ర నియోజకవర్గంగా తీర్చిదిద్దుకోవడానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు కృషి చేస్తామన్నారు. ప్రస్తుతం నగరంలో పారిశుధ్య సమస్య తీవ్రంగా కనిపిస్తుందని, ఈ నేపధ్యంలో కమిషనర్ నియోజకవర్గాల వారీగా అధికారులు, డివిజన్ల కార్పొరేటర్లతో సంయుక్త సమావేశం ఏర్పాటు చేసి సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై చర్చించడం జరిగిందన్నారు. ఉన్నత స్థాయిలో జరుగుతున్న నిర్ణయాలు క్షేత్ర స్థాయిలో అమలు కాకపోవడం వలన ప్రజలు పారిశుధ్యం పట్ల

సంతృప్తిగా లేరన్నారు. కార్పోరేటర్లు కూడా తమ డివిజన్ పరిధిలో నిరంతరం ప్రజలతో మమేకమై సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. డివిజన్ల వారీగా కార్మికుల, పారిశుధ్య నిర్వహణ పనిముట్ల కొరత కూడా గుర్తించామని, సదరు అవసరాలను తీరుస్తామని కమిషనర్ తెలిపారన్నారు. అలాగే కార్మికుల, కార్యదర్శులు, ఇన్స్పెక్టర్ల పనితీరు మెరుగుపడాలని, అందుకు త్వరలో అందుబాటులోకి వచ్చే కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షణ విధానం దోహద పడుతుందన్నారు. కమర్షియల్, ఇంటింటి చెత్త సేకరణ వేరుగా చేస్తామని, మేజర్ డ్రైన్ల నిర్మాణం అవసరమైన ప్రాంతాలో చేస్తామని కమిషనర్ తెలిపినందున రానున్న నెల రోజుల్లో నియోజకవర్గంలో పారిశుధ్య పనుల్లో మార్పు ఉంటుందని భావిస్తున్నామన్నారు. అలాగే పశ్చిమ నియోజకవర్గంలో లక్ష మొక్కలు నాటే లక్ష్యంతో ఇప్పటికే ఆయా ప్రాంతాలను కూడా గుర్తించామన్నారు. ప్లాస్టిక్ నిషేదంపై కూడా జివిఎంసి ప్రత్యేక ద్రుష్టి సారించాలని కోరారు.

సమావేశంలో డిప్యూటీ కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్, సిఎంఓహెచ్ డాక్టర్ అమృతం, ఎంహెచ్ఓల(ఇంచార్జి) సోమశేఖర్, ఎస్ఎస్ లు ప్రసాద్, రాజేష్, కార్పోరేటర్లు, ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.